## క్లుప్తంగా

### క్రికెట్ పోటీలు ప్రారంభం



ప్రారంభిస్తున్న మాజీ జెడ్పీటీసీ రాజు

తాంసి: భీంపూర్ మండలంలోని కమట్‌వాడ లో బుధవారం ఆదివాసీ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభించారు. తాంసి మాజీ జెడ్పీటీసీ తాటిపెల్లి రాజు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. యువకుల ప్రతిభ బయటకు వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో యువ జన సంఘం సభ్యులు మడావి నరేశ్, నగేశ్, గోవింద్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

### దీక్ష భూమి వద్ద భక్తుల సందడి



దీక్ష స్వీకరిస్తున్న భక్తులు

నార్నూర్: మండలంలోని కొత్తపల్లి (హెచ్) జాతీయ బంజారా దీక్షభూమి వద్ద బుధవారం శివనామస్మరణతో మారుమోగింది. భారీగా భక్తులు తరలిరావడంతో రావడంతో జనసంద్రమైంది. దీక్ష గురువు శ్రీసద్గురు ప్రేమ్ సింగ్ మహరాజ్ చేతుల మీదుగా సేవాలాల్ మహరాజ్ దీక్షను వందల సంఖ్యలో భక్తులు స్వీకరించారు. దీక్షలు 41 రోజుల వరకు కొనసాగుతోంది. దీక్ష గురువు ప్రేమ్‌సింగ్ మహరాజ్ మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండటంతో పాటు శాంతియుత వాతావరణం నెలకొంటుందన్నారు.

### జలపాతం వద్ద వైద్య శిబిరం



వైద్య శిబిరం నిర్వహిస్తున్న సిబ్బంది

నేరడిగొండ: మండలంలోని కుంటాల జలపాతంలో వెలిసిన సోమేశ్వరుడి ఆలయానికి బుధవారం భక్తులు పెద్దఎత్తున చేరుకొని దర్శించుకున్నారు. జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద సిబ్బంది వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి భక్తులకు వైద్య సేవలు అందించారు.

### నేడు అంతర్రాష్ట్ర కుస్తీ పోటీలు

- సూర్యాపూర్‌లో 58 ఏళ్లుగా నిర్వహణ



కుస్తీ పోటీల్లో తలపడుతున్న మల్ల యోధులు (ఫైల్)

కుంటాల: శివరాత్రి పండుగ పురస్కరించుకుని 58 ఏళ్లుగా మండలంలోని సూర్యాపూర్ గ్రామంలో కుస్తీ పోటీలను నిర్వహిస్తున్నారు. నేడు(గురువారం) నిర్వహించే పోటీలకు మైదానంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు రాజరాజేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షుడు పల్లె మహేశ్ తెలిపారు. ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

**కుస్తీ పోటీలకు నిలయం..**

మండలంలోని సూర్యాపూర్‌లో గతంలో ఓలా గుర్రపు చౌకీదారు (అప్పటి అటవీశాఖ అధికారి), తిప్ప గజ్జారాంలు కలిసి 58 ఏళ్ల కిందట కుస్తీ పోటీలకు శ్రీకారం చుట్టారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతోపాటు నిజామాబాద్, కరీంనగర్, కర్ణాటక, మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుంచి మల్లయోధులు వచ్చి పోటీల్లో తలపడతారు. మొదట్లో కుస్తీ పోటీల్లో నెగ్గిన ప్రథమ విజేతకు రూ.100 నగదు అందించగా.. ప్రస్తుతం రూ. 5వేలను, వెండి కడియం బహుమతిగా అందిస్తున్నారు.

### పట్టభద్రులు ఓటువేసేనా?

తాంసి: భీంపూర్ మండలంలోని సరిహద్దు గ్రామాలైన కరంజి(టి), గుబిడి వరకు రోడ్డు నిర్మాణ సమస్యను ప్రస్తావిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొనామని మండల గ్రాడ్యుయేట్ల ఫోరం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే నేడు మండల కేంద్రంలోని పోలింగ్ బూత్‌లో ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకుంటారా? లేదా? అనే విషయంలో మండలం అంతటా అయోమయం నెలకొంది. కాగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పరిధిలో ఉన్న అభ్యర్థులు కూడా ఇంతవరకు ఈ విషయం గురించి శ్రద్ధ చూపలేదని తెలుస్తుంది. ఇదిలా ఉంటే మండల పట్టభద్రుల ఫోరం సభ్యులు రోడ్డు సమస్య గురించి వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ఎన్నికలను పాల్గొనమని మరోసారి గుర్తు చేశారు.

తలమడుగు: పల్లకి ఊరేగిస్తున్న గ్రామస్తులు



తాంసి: హోమంలో పాల్గొన్న భక్తులు



బజార్‌హత్నూర్: మహదేవుని ఆలయంలో..



నేరడిగొండ: దర్శనం కోసం బారులుతీరిన భక్తులు



# శంభో శివ శంభో

- ఊరూరా శివనామస్మరణం • ఆలయాలకు పోటెత్తిన భక్తజనం • భజనకీర్తనలు, జాగరణ • ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

జిల్లా వ్యాప్తంగా శివరాత్రి పర్వదినాన్ని బుధవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. బిల్వపత్రాలు, పూలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పలు ఆలయాల్లో శివ పార్వతుల కల్యాణోత్సవం, పల్లకి శోభాయాత్ర నిర్వహించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. – సాక్షినెట్‌వర్క్



పూజలు చేస్తున్న భక్తులు



తలమడుగు: రుయ్యాడిలో శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



సిరికొండ: శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



ఆదిలాబాద్‌రూరల్: పూజలు చేస్తున్న భక్తులు



ఉట్నూర్‌రూరల్: పూజలు చేస్తున్న నాయకులు



బేల: నందీశ్వర ఆలయం వద్ద..



బోథ్: సొనాలలో పూజలు చేస్తున్న భక్తులు

### నాగోబా ఆలయంలో పూజలు



నాగోబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఇంద్రవెల్లి: ఆదివాసీల ఆరాధ్యదైవం, రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన కేస్లాపూర్ నాగోబా ఆలయంలో బుధవారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మెస్రం వంశీయులు అభిషేకం, పూజలు నిర్వహించారు.

### చివరి దశలో వంతెన పనులు



కొనసాగుతున్న వంతెన పనులు

ఇచ్చోడ: మండల కేంద్రంలో నిర్మిస్తున్న డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా శివాజీ చౌక్‌లో నిర్మిస్తున్న వంతెన పనులు చివరి దశకు చేరుకున్నా యి. గత నెల రోజుల కిత్రం వంతెన పనులు ప్రా రంభమయ్యాయి. దీంతో ప్రైవేట్, ద్వి చక్రవాహనాలను సోనార్ గల్లి మీదుగా దారి మళ్లించారు. ఆర్టీసీ బస్సులను మండల కేంద్రంలోనికి అనుమతించడగా ఆర్టీసీ బస్టాండ్ నుంచి జాతీయ రహదారి నుంచి దారి మళ్లించారు. వంతెన పనులు కొనసాగడంతో గత నెల రోజుల నుంచి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. కానీ పనులు పూ ర్తయి వంతెనకు ఇరువైపులా సైడ్‌వాల్ నిర్మాణం పనులు చేపడుతున్నారు. వారం పది రోజుల్లో వంతెన గుండా వాహనాల రాకపోకలు ప్రారంభం కా నున్నాయి. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్సై



పోలింగ్‌కేంద్రానికి చేరుకున్న సిబ్బంది

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం జిల్లా పరిషత్ పాఠశాలలో టీచర్స్, ప ట్టభద్రుల పోలింగ్ బూత్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ అధికారులు ఎన్ని కల సామగ్రితో పోలింగ్ కేంద్రానికి చేరారు. ఎస్సై దుబ్బక సునీల్ పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సిరికొండ: పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని పోలింగ్‌స్టేషన్‌కు అధికారులు, సిబ్బంది బ్యాలెట్ బ్యాక్స్‌లతో చేరుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో పట్టభద్రుల ఎన్నికకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉట్నూర్ డివిజన్‌లో పట్టభద్రులు 2115, టీచర్ 251 ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. పోలింగ్ ప్రశాతంగా నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకున్నారు. పట్టభద్రుల, టీచర్ ఓటింగ్ గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనుంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉట్నూర్ ఇన్‌చార్జి డీఎస్పీ నాగేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్యేల ప్రత్యేక పూజలు



పల్లకి మోస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్‌టౌన్(జైనథ్): పరమ శివుడి కృప కటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జైనథ్ మండలంలోని అడ గ్రామంలో గల శివాలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు స్వాగతం పలికారు.

ఇచ్చోడ: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం శివనామస్మరణతో శివాలయాలు మారోగాయి. మండలంలోని అతిపూరాతన సిరిచెల్మ మల్లికార్జున ఆలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు శివాలయాల్లో భక్తులు శివుని దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.

కైలాస్‌నగర్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లా కేంద్రంలోని గంగపుత్ర సంఘం శివాలయంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. రుద్రాభిషేకం నిర్వహించారు. మహాశివుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఉట్నూర్‌రూరల్: మండలంలోని సాలెవాడ(బి) గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కుటుంబసభ్యులతో కలిసి శివాలయంలో శివలింగానికి దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు పండితుల మంత్రోచ్ఛరణల మధ్య 21 ఫీట్ల రాతి శివుడి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ప్రేమ, దయ, కరుణ కటాక్షాలు ఎల్లప్పుడు ప్రజలపై ఉండాలని వేడుకున్నారు.



పూజలు చేస్తున్న భోజారెడ్డి దంపతులు

బోథ్: మహా శివరాత్రిని పురస్కరించుకుని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దంపతులు, ఆయన కుటుంబసభ్యులు బుధవారం మండలంలోని కైలాస్ టెకిడి నర్మదేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దంపతులు



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

## పుచ్చకాయ సాగు.. బహుబాగు

సిరికొండ: ప్రతీ ఏడాది ఒకే రకమైన పంటలు వేస్తూ.. ఆ పంటకు అధిక తెగుళ్లు.. అధిక చీడపీడలతో దిగుబడులు తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో రైతులు వినూత్న పంటల సాగు చేపడుతున్నారు. సిరికొండ మండలంలోని రాంపూర్(బి) గ్రామంలో పుచ్చకాయల సాగు చేస్తూ.. ఇతర గ్రామాల రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

**ఒక్కరితో మొదలై..**

మండలంలోని రాంపూర్ గ్రామంలోని రైతు చెండే బావురావు తనకున్న 8 ఎకరాల చేనులో వ్యవసాయం చేస్తున్నాడు. గతంలో పత్తి, సోయా, జొన్న, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేసేవాడు. ఒకే రకమైన పంటలు పండించడంతో దిగుబడి అంతంగా వచ్చేది కాదు. ఒకే రకమైన పంటలు కాకుండా ఇతర పంటలు పండించాలని ఆలోచనతో అరటి సాగు చేశాడు. అరటి సాగు కూడా అంతగా దిగుబడి రాలేదు. దీంతో వినూత్నంగా గత ఐదు సంవత్సరాల కిత్రం రబీ పంటగా పుచ్చకాయల సాగుకు శ్రీకారం చుట్టాడు. మొదట 5 ఎకరాల వ్యవసాయ భూమిలో పుచ్చకాయల పంట వేశాడు. పెట్టుబడి ఖర్చులు పోను సుమారుగా రూ. 8 లక్షలు వరకూ లాభాలు గడించాడు. అతడి అన్న చెండే బాలాజీ కూడా పుచ్చకాయం సాగు ప్రారంభించాడు. ప్రస్తుతం ఆ గ్రామంలో 8 మంది రైతులు పుచ్చకాయ చేస్తున్నాడు.



రాంపూర్(బి)లో సాగు చేస్తున్న పుచ్చకాయ పంట

**30 ఎకరాల్లో సాగు..**

వేసవిలో వేడి నుంచి ఉపశమనం పొందేందుకు పుచ్చకాయ తింటారు. ఇలా పుచ్చకాయలకు వేసవిలో మంచి డిమాండ్ ఉంటుందని ఆలోచించిన రాంపూర్(బి) రైతులు. ఒకే పంటను కాకుండా వినూత్నంగా ఆలోచించి పుచ్చకాయ సాగు చేస్తున్నారు. దాదాపు 30 ఎకరాల్లో పుచ్చకాయ పండిస్తున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వ్యవసాయ భూమిలో పంటలు మారుస్తూ.. వినూత్నంగా పంటలను వేస్తూ.. చీడ పీడల భారి నుంచి పంటలను కాపాడుకోవచ్చని రైతులు చెబుతున్నారు.

### అధిక లాభాలు



నేను పుచ్చకాయల పంట ఐదు సంవత్సరాలుగా వేస్తున్నాను. మొదటి రెండు సంవత్సరాలు దిగుబడి అంతగా రాలేదు. పంటలో మెలకువలు పొంది, మంచి లాభాలు ఆర్జించాను. ఈ ఏడాది 7 ఎకరాల్లో సాగు చేస్తున్నాను. పంట మంచి దిగుబడి వస్తే లాభం ఉంటుంది.

– చెండే బావురావు, రైతు, రాంపూర్(బి)

### వేసవిలో డిమాండ్



నేను నాకున్న రెండు ఎకరాల్లో పుచ్చకాయ పంట వేశారు. గత ఏడాది పంట వేస్తే మంచి దిగుబడి వచ్చి లాభం వచ్చింది. ఈ ఏడాది కూడా పంట సాగు చేశాను. వేసవిలో పంటకు మంచి డిమాండ్ ఉంటుంది.

– మోరె రామకృష్ణ, రైతు, రాంపూర్(బి)

### మొదటిసారి సాగు చేస్తున్న



పుచ్చకాయ పంట సాగును నేను ఈఏడాది 5 ఎకరాల్లో మొదటిసారి పుచ్చకాయ సాగు చేస్తున్నాను. ఇప్పకైతే పంట బాగుంది. పంట కొంచెం ఆలస్యంగా వేయడంతో పూత దశలో ఉంది.

– చెండె విలాస్, రైతు, రాంపూర్(బి)

### వడ్ల మాటున ఫర్నిచర్ తరలింపు

కడెం: ధాన్యం సంచుల మాటున అక్రమంగా ఫర్నిచర్ తరలిస్తున్న ఓ వాహనాన్ని కడెం అటవీ అధికారులు పట్టుకున్నారు. బుధవారం మండలంలోని గంగాపూర్ గ్రామం నుంచి ట్రాక్టర్ ట్రాలీ కింద భాగంలో టేకు ఫర్నిచర్ సోఫా సెట్, బెడ్లు, డ్రెస్సింగ్ టేబుల్, డైనింగ్ టేబుల్ విడిభాగాలు పేర్చి అనుమానం రాకుండా పైన ధాన్యం బస్తాలు లోడ్ చేశారు. పక్కా సమాచారం మేరకు ఎఫ్ఎస్‌వో కింగ్ ఫిషర్ ట్రాక్టర్‌ను పట్టుకుని కడెం అటవీరేంజ్ కార్యాలయానికి తరలించారు. పట్టుబడిన ఫర్నీచర్ విలువ సుమారు రూ.40 వేలు ఉంటుందన్నారు. ట్రాక్టర్‌ను, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు కడెం ఎఫ్ఆర్ఓ గీతారాణి పేర్కొన్నారు.

### శివరాత్రికి మాత్రమే దర్శనం



నేరడిగొండ: కుంటాల జలపాతం వద్ద సహజ సిద్ధంగా ఏర్పడిన గుహలో శివలింగం, నందీశ్వరుడిని దర్శించుకోవాలంటే మహాశివరాత్రి సందర్భంగా రెండు రోజుల పాటు దర్శనానికి వీలుంటుంది. దీంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు దర్శనం కోసం ఆతృతగా ఎదురు చూస్తుంటారు.

### రంజాన్ రేషన్ సరుకులు పంపిణీ



సరుకులను అందజేస్తున్న సభ్యులు

ఆదిలాబాద్‌టౌన్: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉమీద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో నిరుపేదలకు సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు ముహమ్మద్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ రేషన్ పంపిణీలో అర్హులైన పేదలకు 50 రేషన్ ప్యాకేజీలను అందజేస్తున్నామన్నారు. ప్యాకేజీ ధర రూ. 1లక్ష 20 వేలు ఉండగా, ప్రతీ ప్యాకేజీలో 2వేల 500 విలువైన నిత్యావసర సరుకులు ఉన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో షౌకత్ అలీ, ఖలీల్ అహ్మద్, సలీమ్ మొహియుద్దీన్, అబ్దుల్ రషీద్, ముహమ్మద్ హమీదుల్లా అన్వర్, ముహమ్మద్ అబ్దుల్ బాసిత్ పాల్గొన్నారు.